సూర్య
నిజామాబాద్ కామారెడ్డి
సూర్య 19వ వసంతంలోకి
www.suryaa.com
ఆదివారం 16 నవంబర్ 2025 6 పేజీలు

### రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను

# యుద్ధప్రాతిపదికన పూర్తి చేయండి

- ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి - కలెక్టర్‌తో కలిసి అధికారులతో సమీక్ష
- ఆర్.ఓ.బీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని వెల్లడి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలోని వివిధ ప్రాంతాలలో కొనసాగుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం ఆయన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఆర్.ఓ.బీ పనుల పురోగతి, ధాన్యం కొనుగోళ్ళు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష జరిపారు. నిజామాబాద్ రూరల్ మండలం మాధవనగర్, మాక్లూర్ మండలం అడవిమామిడిపల్లి, నిజామాబాద్ అర్బన్ పరిధిలోని అర్సపల్లి ఆర్ ఓ బీల నిర్మాణ పనులపై చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆర్.ఓ.బీల నిర్మాణాల కోసం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నిధులను సైతం విడుదల చేసిందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. మాధవనగర్ ఆర్.ఓ.బీకి(మిగతా 2లో)



### రైతులకు ఎలాంటి

# ఇబ్బందులు కలగకుండా చూడాలి

- పిపిసికి తరలించే ముందు తేమశాతాన్ని పరిశీలించాలి
- ట్యాగ్ చేసిన ధాన్యాన్ని మిల్లర్లకు పంపించే ఏర్పాటు చేయాలి
- ట్యాబ్ ఎంట్రీలు సక్రమంగా నమోదు చేయాలి
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలం లోని గండిమాసానీపేట్ పిపిసి సెంటర్‌లో ఉన్న వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం సందర్శించి పర్యవేక్షించారు. కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వెంట ఎల్లారెడ్డి డివిజన్ ఆర్డిఓ పార్థ సింహారెడ్డి, తహశీల్దార్ ప్రేమ్ కుమార్ , యెల్లారెడ్డి చైర్మన్, ఏగుల నర్సింలు,తో కలిసి పిపిసి సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పంట తేమ శాతం ను ప్రత్యక్షంగా పరిశీలించి, రైతులతో మాట్లాడి వారి సమస్యలను, సూచనలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుభ్రం చేసిన ధాన్యాన్ని మాత్రమే పిపిసిలో స్వీకరించాలన్నారు. సేకరించిన (మిగతా 2లో)



# ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

- బాన్సువాడ కోర్టు జడ్జి టిఎస్పీ భార్గవి

**సూర్య బాన్సువాడ రూరల్**

కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవడానికి ప్రత్యేక లోక్ అదాలత్ మంచి అవకాశ మని,కక్షిదారులు దీన్ని పూర్తిగా సద్విని యోగం చేసుకోవాలని బాన్సువాడ కోర్టు జడ్జి టిఎస్పీ భార్గవి సూచించారు. శని వారం కోర్టు ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి భార్గవి మాట్లాడుతూ నిడివిగా సాగుతున్న వివాదాలు ప్రజలకు ఇబ్బందులను కలిగి స్తాయి. ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా వేగం గా, సులభంగా, పరస్పర అంగీకారంతో సమస్యల పరిష్కారం (మిగతా 2లో)



# నడిరోడ్డుపై గుంత ప్రయాణం చేసేది ఎట్లా



**సూర్య వేల్పూర్**

ఆర్మూర్ మోర్తాడ్ మండలాల నుండి వేల్పూర్ మండలానికి భీంగల్ మండల కేంద్రానికి ప్రయాణం చేయాలంటే ప్రజలు భయాందోళన గురవుతున్నారు. వేల్పూర్ ఎక్స్ రోడ్ మీదుగ మండల కేంద్రానికి వెళ్లే దారిలో అమీనాపూర్ వద్ద నడి రోడ్డుపై పెద్దగుంత పడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉద్యోగస్తులు ఆ రోడ్డుపై వెళ్లాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందని అంటున్నారు. ద్విచక్ర వాహనాలు ఆ గుంతలో పడడంతో ద్విచక్ర (మిగతా 2లో)

### జాతీయ రహదారులపై, దారి దోపిడీలకు పాల్పడిన

# అంతరాష్ట్ర పార్థి దొంగల ముఠాపై పీడీ యాక్ట్ అమలు

- 14 తీవ్రమైన దోపిడీ, దొంగతన కేసుల్లో నిందితుడికి నిర్బంధ ఉత్తర్వులు
- ఒక సంవత్సర కాలం పాటు బెయిల్ లేకుండా జైలుకే పరిమితం.
- తరచూ నేరాలకు పాల్పడుతున్న వారికి పీడీ ఆక్ట్ తప్పదు
- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జాతీయ రహదారులపై దొంగతనాలు, దారి దోపిడీలు గ్రామీణ ప్రాంతాల్లో ఇండ్ల దొంగతనాలకు పాల్పడుతూ ప్రజల్లో భయం, అసురక్షిత వాతావరణం సృష్టించిన అంతర్రాష్ట్ర పార్థి దొంగల ముఠాపై కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంది. ఈ క్రమంలో ఇప్పటికే సెప్టెంబర్ 25 న ముఠా సభ్యులు 1) కృష్ణ బాబు షిండే ఏ కృష్ణ కుమార్ షిండే, 2) నామ్‌దేవ్ ఏ రామ్‌కిషన్ భోస్లే ఏ రామ్‌దాస్, 3) రాథోడ్ అజిత్ రమేశ్ ఏ అజయ్ పైన పీడీ యాక్ట్ అమలు చేయడం జరిగింది. ఇక అదే ముఠాకు చెందిన మరో ప్రధాన నిందితుడు భాస్కర్ భాపురావ్ చవాన్ ఏ (మిగతా 2లో)



# రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయండి

(మొదటి పేజి తరువాయి)

రూ. 3.15 కోట్లు, అర్సపల్లి ఆర్.ఓ.బీ పనుల కోసం రూ. 7.46 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు రవాణా పరంగా మరింత సౌలభ్యం కలిగేలా పనులను సకాలంలో పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని, పనులను సకాలంలో పూర్తి చేయకుండా అలసత్వం ప్రదర్శించే కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. నిర్దేశిత గడువును ఏర్పర్చుకుని యుద్ధప్రాతిపదికన పనులను చేపట్టి పూర్తి చేయించేలా చొరవ చూపాలని అధికారులకు హితవు పలికారు. అడివిమామిడిపల్లి వద్ద బీ.టీ రోడ్డు తదితర పనులను పూర్తి చేసి, డిసెంబర్ 15 నాటికి వంతెనను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. కాగా, జిల్లాలో గోదావరి పరీవాహక ప్రాంత రైతులు ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వరి పైరు నీటి మునిగి పంట దెబ్బతిన్నందున బాధిత రైతులను ఆదుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. రంగు మారిన, దెబ్బతిన్న ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చూడాలన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోళ్ళు జరిగాయని, ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుకు ధాన్యం సేకరణ పూర్తయ్యిందని, మరో 2.5 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం దిగుబడులు కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశాలు ఉన్నాయని అంచనా వేశామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా, వారికి నష్టం వాటిల్లకుండా కొనుగోళ్ళ ప్రక్రియను సాఫీగా జరిగేలా చూడాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సూచించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ వ్రతాలు..

**సూర్య రాజంపేట**



మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలో కార్తీకమాస ఏకాదశి సందర్భంగా శనివారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. సుమారు 15 జంటలు ఈ వ్రతాల్లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. కామారెడ్డి, నిజామాబాద్, సిరిసిల్ల తదితర జిల్లాల నుండి భక్తులు విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ కమలాకర్ రెడ్డి, ఈఓ ప్రభురాంచంద్రం గుప్తా, ఆలయ అర్చకులు, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్‌తో పాటు ఆలయ సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య నిజాంసాగర్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పను లను వేగవంతంగా చేసి ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసు కోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం నిజాంసాగర్ మండలంలోని సుల్తాన్ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న లబ్ధిదారులతో మాట్లాడి ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా చేసి త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు సకాలంలో వస్తున్నాయా లేదా అని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బంజేపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, వెలగనూరు గ్రామంలో అచ్చంపేట్ పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు.కొనుగోలు కేంద్రాల్లో దాన్యం నిల్వలను, తూకం చేస్తున్న తీరును, తూకం చేసిన వరి ధాన్యం బస్తాలను ఆయన పరిశీలించారు. వరి ధాన్యాన్ని తూకం చేసిన వెంటనే బస్తాల వివరాలను ట్యాబ్ లో ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. తూకం చేసిన ధాన్యం బస్తాలను కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. లారీల కొరత లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఓ,తహసీల్దార్ బిక్షపతి, ఎంపీడీవో శివకృష్ణ,, ఏవో అమర్ ప్రసాద్, ఐకెపి ఏపీఎం ప్రసన్నా రాణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిలు, హౌసింగ్ శాఖ అధికారులు, అచ్చంపేట్ సొసైటీ చైర్మన్ నరసింహారెడ్డి, కార్యదర్శి సంగమేశ్వర్ గౌడ్, గ్రామ పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా ఉపాధికల్పనా అధికారిగా మేకా కిరణ్ కుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా ఉపాధి కల్పనాధికారిగా కిరణ్ కుమార్ ఇటీవల గ్రూప్ వన్ లో నియమితులైన కిరణ్ కుమార్ శనివారం అధికారిక బాధ్యత లను చేపట్టారు. శనివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్క అందించిన ఉపాధి అధికారి కిరణ్ కుమార్ ఇటీవలే గ్రూప్-1 లో నియమితులైన కిరణ్ కుమార్ ఉపాధి అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

## సాగుకు అనుకూలం డిఆర్ఆర్ దన్ 73

**సూర్య వేల్పూర్**

వానాకాలం వేసంగిలో రైతులు వరి పంటను వేయడానికి అనుకూలమైన విత్తనాలను భారత వరి పరిశోధన సంస్థ రాజేంద్రనగర్ హైదరాబాద్ వారు డిఆర్ఆర్ దన్ 73 రకం రూపొందించారని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఇట్టి రకాన్ని సాగు అనుకూలతలను వివరించారు. నీటిపారుదల వర్షాధారధ తక్కువ లోతు నేలల ప్రాంతాలకు అనుకూలంగా ఉంటుందని తక్కువ ఫాస్ఫరస్ ఉన్న నేలల్లో కూడా పెరుగుతుందని ఫాస్పరస్ ను ఒక ఎకరాకు 24 కిలోల మోతాదు వాడినప్పుడు సాధారణ పరిస్థితిల్లో 24 క్వింటాళ్లు ఎకరానికి వస్తుందని అన్నారు. ఒక ఎకరాకు 16 కిలోల ఫాస్ఫరస్ వాడినప్పుడు 16 కింటాలు ఎకరాకు వస్తుందన్నారు. పంటకాలం 120 నుంచి 125 రోజులు అగ్గి తెగులును కొంతవరకు తట్టుకోగల ుగుతుందని ఇట్టి పంటను కర్ణాటక ఒడిస్సా తెలంగాణ రాష్ట్రాలకు సిఫార్సు చేయబడింది అన్నారు. విత్తనాలు లభించు స్థలము భారతీయ వర పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ హైదరాబాదు ఫోన్ నెంబర్ 040 -24591241

## సిఈఐఆర్ ద్వారా మొబైల్ ఫోన్స్ రికవరీ

**సూర్య బాల్కొండ / మెండోరా**



మెండోరా మండలంల కేంద్రంనికి చెందిన మకూరి శ్రీనివాస్ మొబైల్ ఫోన్లను పోగొట్టుకోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు సిఈఐఆర్ పోర్టర్ ద్వారా మొబైల్ ఫోన్ ను రికవరీ చేసి సంబంధిత యజమానులకుశనివారం ఎస్సైసుహాసిని పోలీస్ స్టేషన్ కి పిలిపించి ఫోన్లను అందజేశారు. బాధితులు ఎస్సై కి,పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ ఆలయ వార్షిక మహోత్సవం

**సూర్య రెంజల్**

శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా మహా యజ్ఞ హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల కేంద్రంలో గ్రామ దేవత అయినటువంటి శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ అమ్మవారికి ఉదయం నుండి అభిషేకాలు, పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య మహా యజ్ఞం హోమ కార్యక్రమాన్ని చేపట్టారు. యజ్ఞ హోమం కార్యక్రమాన్ని నిర్వహించి పూర్ణాహుతి తో సమాప్తం చేపట్టారు. ఈనెల 23 తేదీన అమ్మవారికి బోనాల పండుగను నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీని నిర్వాకులు తెలిపారు. కొరకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, సభ్యులు, దంపతులు, మహిళలు భక్తులు పాల్గొన్నారు.



## రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి.

(మొదటి పేజి తరువాయి)

ధాన్యాన్ని ట్యాగ్ చేయబడిన రైస్ మిల్లులకు సమయానికి రవాణా చేయాలని, ట్యాబ్ ఎంట్రీలు పి పి సి వారీగా సక్రమంగా నమోదు కావాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలు పనిచేయాలని సూచించారు.అలాగే రైతుల కోసం ముఖ్య సూచనలు చేశారు. పిపిసికి వరి తీసుకురాకముందు తప్పనిసరిగా శుభ్రం చేయాలి. 17% లోపు తేమ శాతం ఉన్న ధాన్యాన్ని మాత్రమే తీసుకురావాలి. తూకం వేయించే ముందు పంట తేమను పరిశీలించుకోవాలి. అని అన్నారు.నాణ్యమైన ధాన్య సేకరణ, వ్యవస్థ పారదర్శకత బలోపేతం కోసం పి ఎ సి ఎస్ సొసైటీ సీఈఓ లకు సెంటర్ ఇన్‌చార్జ్‌లకు కలెక్టర్ స్పష్టమైన సూచనలు చేశారు.ఆయన వెంట డిసిఎస్ఓ, డిసిఒ, రామ్మోహన్ రావు డి ఎం సి ఎస్ ఓ, ఎల్లారెడ్డి తాసిల్దార్ ప్రేమ్ కుమార్. ఇంచార్జ్ ఏవో అనిల్ కుమార్ , ఏ ఈ ఓ లు, ముఖిద్, రవీందర్ , సొసైటీ సిబ్బంది, మల్లేష్, దాస్, సత్యం తదితరులు పాల్గొన్నారు

## జాతీయ రహదారులపై, దారి దోపిడీలకు పాల్పడిన అంతర్రాష్ట్ర పార్థి దొంగల ముఠాపై పీడీ యాక్ట్ అమలు

(మొదటి పేజి తరువాయి)

భాస్కర్‌దాదా రావ్ చవాన్ (%ూ/శీ% బాపురావ్ చవాన్, 27 సంవత్సరాలు, కులం: పార్థి, వృత్తి: సెంట్రింగ్ పని, నివాసం: జంభాలి తండా, ముక్కేడ్ తాలూకా, నాందేడ్ జిల్లా %-% మహారాష్ట్ర) సదాశివనగర్, గంధారి, తాడ్వాయి, పిట్లం , బీర్కూర్, మద్నూర్ పోలీస్ స్టేషన్లతో పాటు నిజామాబాద్ మరియు నిర్మల్ జిల్లాలలో మొత్తం 14 ప్రమాదకర దోపిడీ మరియు చోరీ కేసుల్లో నేరాలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ప్రస్తుతం అతను నిజామాబాద్ సెంట్రల్ జైలులో నిర్బంధంలో ఉన్నాడు. ఈ నేపథ్యంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను సదాశివనగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. సంతోష్ కుమార్, యస్ఐ పుష్పరాజ్, గాంధారి యస్ఐ ఆంజనేయులు మరియు హెడ్ కానిస్టేబుల్ వి.ఎల్. నర్సింలు శనివారం రోజున15న నిజామాబాద్ సెంట్రల్ జైల్లో నిందితులకు అందజేశారు. వారి నేరపూరిత చర్యలు సమాజంలో శాంతి-భద్రతలకు తీవ్రమైన విఘాతం కలిగిస్తున్నందున, ప్రజల రక్షణ కోసం పీడీ యాక్ట్ ప్రయోగించడం తప్పనిసరి అయింది. ఈ చట్టం ప్రకారం నిందితులు ఒక సంవత్సరం పాటు బెయిల్ లేకుండా జైలులోనే నిర్బంధంలో ఉండే అవకాశం ఉంది. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ"ప్రజలకు హాని కలిగించేలా తరచూ నేరాలకు పాల్పడేవారిపై ఇకపై కఠిన చర్యలు తప్పవు. సమాజంలో అస్థిరత, భయం కలిగించే వ్యక్తులను నిర్బంధించేందుకు పీడీ యాక్ట్‌ను ఖచ్చితంగా అమలు చేస్తాము. నేరాలు మానుకుని, సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా జీవించాలని ఎస్పి రాజేష్ చంద్ర తెలిపారు". నేరాలకు పాల్పడే ఎవరిపైనైనా ఇలాంటి చర్యలు తీసుకోవడంలో పోలీస్ శాఖ ఎలాంటి వెనుకంజ వేయదని ఎస్పీ స్పష్టం చేశారు.

## ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి.

(మొదటి పేజి తరువాయి)

సాధ్యమవుతుం ది. కక్షిదారులు కోర్టు మీద భారం తగ్గించేలా, తమ సమ యం ఆదా అయ్యేలా ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలి అన్నారు. సామరస్య పూర్వ కంగా సమస్యలను పరిష్కరించు కోవడం ద్వారా కుటుంబాల మధ్య, పొరుగు వారిలో, వ్యాపార భాగస్వాముల మధ్య స్నేహపూర్వక వాతా వరణం నెలకొంటుం దని ఆమె వివరించారు .న్యాయవ్యవస్థ లక్ష్యం శిక్షించడం మాత్రమే కాదని, ప్రజలకు న్యాయం వేగంగా అందించడం ముఖ్యమని జడ్జి గుర్తుచేశారు.కార్యక్రమంలో పాల్గొన్న కేసుల పక్షాల మధ్య చర్చలు జరిగాయి. లోక్ అదాలత్ ద్వారా పరిష్కాం మయిన కేసులు పక్షాలకు చట్టపరంగా బలమైనవేనని కోర్టు అధికారులు తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఖలీల్, మొగులయ్య, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొని లోక్ అదాలత్ నిర్వహణలో సహకరించారు.

## నడిరోడ్డుపై గుంత ప్రయాణం చేసేది ఎట్లా

(మొదటి పేజి తరువాయి)

వాహనాలు కార్లు ధ్వంసం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ అదుపుతప్పి ద్విచక్ర వాహనాలు ఆ గుంతలో పడినట్లయితే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఎక్కువగా ఉంది. రాకపోకలు ఎక్కువగా ఉన్న రోడ్డు కావడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురవుతు న్నారు. మండల కేంద్రం కావడంతో ఉన్నతాధికారులు ప్రయాణాలు చేయడం అదేవిధంగా ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు కూడా అదే రోడ్డుపై వెళ్తున్నప్పటికిని చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఆ రోడ్డును బాగు చేసి గుంతలను పూడ్చాలని కోరుకుంటున్నారు. ప్రాణాలు పోయే వరకు గుంతను పూడ్చడానికి అధికారులకు చేతులు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# విజయవంతమైన బీసీ ఆక్రోశ సభ....

**- హాజరైన జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ చిరంజీవులు, విశారదన్ మహారాజ్.**

**- గర్జించిన బిసి నాయకులు, మేధావులు , విద్యా వేత్తలు.**

**సూర్య కామారెడ్డి టౌన్**




కామారెడ్డి వేదికగా శనివారం రోజున గల్లి నుండి ఢిల్లీ దాకా వినిపించే విధంగా బీసీలంతా ఒక్క తాటిపై ఏకమై కామారెడ్డి లోని సత్య కన్వెన్షన్ లో బీసీ ల 42 శాతం రిజర్వేషన్ వచ్చేంతవరకు తెగించి కొట్లాడే అని....ఒకే గొంతుకై నినదించారు "జై బీసీ...జై జై బీసీ " అంటూ సభా వేదిక మారు మోగింది, అందరూ ఒకటై కాంగ్రెస్ ,బిజెపి, బీఆర్ఎస్, మూడు పార్టీలను ఎండగట్టారు... వేదికపై విచ్చేసినటువంటి ముఖ్య అతిధులు , అతిధులు బిసి బడుగు బలహీన వర్గాలకు ఆధ్యులు , పూజ్యులైనటువంటి నాయకులను ఒక్కసారి స్మరించుకొని జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు... జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ మనమెంతో మనకంత అనే నినాదం తో మనము ముందుకెళ్లాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఇంటలెక్చువల్ చేసి చైర్మన్ ఐఏఎస్ ఆఫీసర్ చిరంజీవి మాట్లాడుతూ 42 శాతం చట్టచవ్వల్లో రిజర్వేషన్ పాస్ అయ్యేంతవరకు ఏ పార్టీని లెక్క చేయకుండా ముందడుగు వేసి తెగించి కొట్టాలని ఉపదేశించారు అదేవిధంగా విశారదన్ మహరాజ్ మాట్లాడుతూ అన్ని పార్టీలకు మనము సపోర్ట్ చేశాము అందరికీ ఓటేశాము కానీ అందరూ మనల్ని వాడుకున్నారు తప్ప మనకు తగిన ప్రాధాన్యత ఇప్పటివరకు ఏ పార్టీ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు... రాష్ట్రంలో ఐదు శాతం ఉన్నవారు అందలమెచ్చారు 10 శాతం ఉన్నవారు అందలమేరికారు 12 శాతం ఉన్న వాళ్లకు ప్రాముఖ్యత ఉంది 57% ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అడిగితే జీర్ణించుకోలేకపోతున్నారు ఇది ముమ్మాటికి అగ్రవర్ణాలకుట్రే అని గొంతెత్తి నినదించారు , బీసీ జేఏసీ నాయకులు ఇది ఆరంభం మాత్రమే ఇక నుండి కలిసి కట్టి తెగించి కొట్లాడాడుడే 42 శాతం రిజర్వేషన్ దక్కించుకోవాలని ఏకతాటిపై నడిచి ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి అన్ని కుల సంఘ నాయకులు బీసీ జేఏసీ ముఖ్య నాయకులు సినిమా డైరెక్టర్ శంకర్ మరియు ఉస్మానియా యూనివర్సిటీ మేధావి వర్గం అదేవిధంగా ఆకుల శ్రీనివాస్ మామిళ్ల అంజయ్య బాలరాజు గౌడ్ ఎంజి వేణుగోపాల్ బాలా అర్జున్ గౌడ్ డాక్టర్ పుట్ట మల్లికార్జున్ హరి కిషన్ గౌడ్ సబ్బని కృష్ణ హరి సంపత్ గౌడ్ మహేష్ శ్రీధర్ గౌడ్ రమేష్ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీన్ బస్ స్టాండ్లో సిసిఈ కవిత పరిశీలన

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ టీజిఎస్ఆర్టీసి నిజామాబాద్ బస్టాండ్, ఆర్.ఎం. కార్యాలయంలో ఉన్న భవనాల పరిస్థితిని పరిశీలించడానికి కార్పొరేట్ చిప్ ఇంజనీర్ కవిత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భవనాల గోడలు, పైకప్పులు, డ్రైనేజ్ వ్యవస్థ, ప్రయాణికుల విశ్రాంతి గదులు, టికెట్ కౌంటర్లు తదితర ముఖ్య విభాగాలను సమగ్రంగా పరిశీలించారు.సిసిఈ తో పాటు నిజామాబాద్ రీజినల్ మేనేజర్టి. జోస్నా, డిప్యూటి రీజినల్ మేనేజర్ మధుసూదన్ 0, డిపో మేనేజర్లు, కార్యాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ విభాగ అధికారులు,సెక్యూరిటీ నిబ్బంది ఉన్నారు. బస్ స్టాండ్లో మరమ్మతులు అత్యవసరంగా చేయాల్సిన ప్రాంతాలను గుర్తించి, అవసరమైన అభివృద్ధి పనులకు సంబంధించిన సూచనలు అధికారులకు అందించారు.ప్రయాణికుల సౌకర్యాలు, భద్రత, పరిశుభ్రతకు ఎటువంటి లోపాలు ఉండకూడదని ఆమె పేర్కొన్నారు. భవనం పాడై పోయిన చోట్ల వెంటనే పనులు ప్రారంభించేందుకు సంబంధిత విభాగానికి ఆదేశాలు జారీ చేశారు.

## సిద్దిరామేశ్వర ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీసిద్ధిరామేశ్వర ఆలయంలో కార్తీక మాస చివరి శనివారం కావడంతో మండలం నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున ఆలయానికి భక్తులు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పెద్ద ఎత్తున సామూహిక సత్యనారాయణ వ్రతాలను ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి పద్మ శ్రీధర్ చెప్పారు.

## మాలవత్ పూర్ణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

**సూర్య మోపాల్**



సిరికొండ మండలంలోని పాకాల గ్రామానికి చెందిన ఎవరెస్ట్ అధిరోహిణి మాలవత్ పూర్ణ తండ్రి మాలవత్ దేవదాస్ నాయక్ ఇటీవల అనారోగ్యం తో మరణించారు. ఈ విషయం తెలిసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి శనివారం పూర్ణ కుటుంబాన్ని కలిసి పరామర్శించారు.మాలవత్ దేవదాస్ నాయక్ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే , పూర్ణతో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, పూర్ణ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తానని, అలాగే దేవదాస్ నాయక్ ఆసుపత్రి చికిత్సకు సంబంధించిన ఖర్చులు ప్రభుత్వం ద్వారా పొందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గొల్ల ఎర్రన్న, భాస్కర్ రెడ్డి, ఉమ్మాజీ నరేష్, మండల అధ్యక్షుడు బాకారం రవి, శివాజీ నాయక్, ప్రవీణ్, దేగాం సాయిలు, మహేందర్, బాకారం సంతోష్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాఠశాల భవనానికి శంకుస్థాపన

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని ప్రైమరీ స్కూల్ నూతన భవన నిర్మాణానికి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. పాఠశాల భవనం పూర్తిగా శిథిలవస్థకు చేరినందున వేల్పూర్ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ నిధులనుండి కోటి మూడు లక్షలు మంజూరు చేయించి తనదైన శైలిలో ముద్ర వేసుకున్నారు. శనివారం రోజున శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. తాను ప్రభుత్వంలో లేనప్పటికిని అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి స్వాగతం పలుకుతూ పూలు జల్లుతూ కార్యక్రమానికి ఆహ్వానించారు. వేల్పూర్ మండల కేంద్రానికి మరో శ్రీమంతుడు గ్రామాన్ని దత్త తీసుకున్నాడని టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, ప్రశాంత్ రెడ్డిని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రేగుల రాములు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి, పచ్చల నడుకుడ మాజీ సర్పంచ్ గంగారెడ్డి ఎంఈఓ రేణుక, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కార్యకర్తలు తదితరులు ఎంపీడీవో బాలకిషన్ తహసిల్దార్ శ్రీకాంత్ ఏఈ శ్రీనివాస్ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు " గేదెలకు" గాలికుంటు టీకాలను వేయించుకోవాలి

**సూర్య కామారెడ్డి టౌన్**



సరంపల్లిలో విజయ డైరీ అధ్యక్షులు ఆకుల రవికుమార్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఈరోజు గేదెలకు గాలికుంటు టీకాను వేయడానికి క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది దీనిలో డాక్టర్లు రవి కిరణ్ శ్రీనివాస్ ప్రవీణ్ బాలు నలుగురు డాక్టర్లు క్యాంపులో పాల్గొన్నారు అలాగే కార్యదర్శి కంచర్ల రాజగోపాల్ కమిటీ సభ్యులు కొత్తూరు బాల్రాజ్ మామిళ్ల నర్సింలు సంగిశెట్టి నాగరాజు పెరిక శ్రీనివాస్ కొత్తూరి రాజు కుమార్ పోలు బాల్ నరసింహులు రైతులు ఈ క్యాంపును సద్వినియోగం చేసుకున్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల స్టేట్ కౌన్సిలర్‌గా పచ్చల నడుకుడా వాసి

**సూర్య వేల్పూర్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్ ఉద్యోగుల సంఘం నిర్వహించిన ఎన్నికల్లో స్టేట్ కౌన్సిలర్ గా పచ్చల నడుకులవాసి అల్లకొండ రాకేష్ చంద్ర విజయం సాధించారు. ఇందులో జిల్లాలోని నిజామాబాద్ బోధన్ ఆర్మూర్, భీంగల్ ఓటరు లు తన గెలుపుకు కృషి చేసినందున వారికి ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగుల సాధక బాధకాలను తప్పకుండా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈయన పదవిలో ఉన్నంత వరకు ప్రభుత్వ ఉద్యోగులకు చాలా వరకు సహకారాలు చేసేవాడు.ఈయన ఎన్నిక పట్ల పదవి విరమణ చేసిన ఉద్యోగులంతా హర్షం వ్యక్తం చేశారు.

## ఎల్లయ్య చెరువును పరిశీలించిన చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరావు

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ పట్టణంలోనీ చారిత్రక ఎల్లయ్య చెరువు కబ్జాలకు గురవుతుందన్న ఫిర్యాదులపై చివరకు అధికారులు స్పందించారు. స్థానిక బిజెపి నాయకులు పలుమార్లు సాగునీటి, రెవెన్యూ,సబ్‌కలెక్టర్ కార్యాల యాలకు ఫిర్యాదులు చేసినా చర్యలు కనిపించక పోవ డంతో, వారు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్యాలయాన్ని ఆశ్రయించారు. మంత్రి అందుబాటులో లేకపోవడంతో ఆయన సహా యకునికి ఫిర్యాదు అందజేశారు.వెంటనే సంబంధిత అధికారులకు సమగ్ర విచారణ ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో శనివారం జిల్లా చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరావు స్వయంగా బాన్సువాడకు చేరుకుని ఎల్లయ్య చెరువునుపరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక బిజెపి పట్టణ అధ్యక్షులు కోణాల గంగా రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు తుప్తి శివప్రసాద్, శంకర్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ49 ఎకరాల విస్తీర్ణం గల ఈ చెరువు, కాలువలు పలువురి అక్రమ కబ్జాలకు గురై పోయాయని, చెరువును కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకో వాలని కోరారు.చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరావు మాట్లాడుతూఎల్లయ్య చెరువుపై పూర్తి స్థాయి సర్వే చేయిస్తాం. చెరువు, కాలువలు కబ్జా చేసిన వారిపై శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు అనిల్ ,పాశం, భాస్కర్‌రెడ్డి, వెంకట్, సాగునీటి అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసన్నపల్లిలో ఆరోగ్య శిబిరం విజయవంతం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని ఇసన్నపల్లి గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శనివారం మెదక్ జిల్లా రామాయంపేట లయన్స్ క్లబ్,స్నేహబంధు ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దామోదర్ రావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇందులో భాగంగా గ్రామంలో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాదగౌడ్, లయన్స్ క్లబ్ సభ్యులు సతీష్ రావు, బాలరాజు, మెడిసిటీ ఆసుపత్రి, వైద్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

## నేటి బాలలే రేపటి పౌరులు .

**- జడ్జి కుమారి భార్గవి..**

**సూర్య నస్రుల్లాబాద్**



దేశ భవిష్యత్తు నిర్మాణం పిల్లల చేతుల్లోనే ఉందని, అందుకే విద్యార్థులు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ, శ్రద్ధ, సేవాభావం అలవర్చుకోవాలని బాన్సువాడ జడ్జి TSP కుమారి భార్గవి అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నసురుల్లాబాద్ ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి విలువైన సందేశాన్ని అందించారు.జడ్జి కుమారి భార్గవి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, దేశ అభివృద్ధి, సమాజ సంక్షే మం మీ చేతుల్లో ఉంది. అందుకే ప్రతి విద్యార్థితన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకొని,దాన్ని సాధించేం దుకు కష్టపడాలి.శ్రమ, పట్టుదల, నైతికత ఉన్నచోట విజయమే ఉంటుంది అని వివరించారు. పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించడం అత్యంత అవసరం. చదువు అనేది కేవలం పుస్తకాల జ్ఞానమే కాదు, మంచితనం, క్రమశిక్షణ, మనుషుల పట్ల ప్రేమ, సమాజ సేవఇవి కూడా నిజమైన విద్యే అని పేర్కొన్నా రు.విద్యార్థులు తమ తల్లిదండ్రులకు,పాఠశాలకు, గురువులకు మంచి పేరు తీసుకొచ్చేలా ప్రవర్తించాలని, భవిష్యత్తులో బాధ్యతగల పౌరులుగా దేశ సేవ చేయాలని సూచించారు.గురుకుల పాఠశాలలో చదువుతో పాటు ప్రతిభను పెంపొందించడంలో గురువులు చూపుతున్న కృషిని ఆమె ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాహుల్ మాట్లాడుతూ బాలల దినోత్సవం భావతత్వం పిల్లలను స్ఫూర్తిపరచడం ,

## గుర్తు తెలియని మృత దేహం లభ్యం

**సూర్య బాల్కొండ / మెండోరా**



మెండోరా మండలం దూద్గావ్ గ్రామంలో శనివారం గుర్తు తెలియని మృతదేహం లభ్యం అయినట్లు మెండోరా ఎస్ఐ సుహాసిని తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మృతుని వయస్సు సుమారుగా 50 సంవత్సరలు ఉండి బ్లు కలర్ షర్ట్, బ్లాక్ కలర్ ప్యాంట్, బ్లాక్ బెల్ట్ ధరించాడని, తెల్లని వెంట్రుకలు తెల్లటి గడ్డం కలిగి ఉన్నాడని తెలిపారు, ఆచూకీ తెలిసిన వారు మెండోరా పోలీస్ వరుని సంప్రదించాలని పేర్కొన్నారు,శ్రీధర్ రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆర్మూర్ రూరల్ 8712659859, సుహాసిని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 8712659864 గల నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 16 నవంబర్ 2025

# పత్తి రైతుల సమస్యలు పరిష్కరించండి.

## - వ్యవసాయ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశాల మేరకు, మార్కెటింగ్ అధికారి రమ్య శనివారం మద్నూర్ సీసీఐ సెంటర్లను సందర్శించారు. ఈ సందర్శనలో ఆమె రైతులతో మాట్లాడి వారి పరిస్థితులను, సమస్యలను తెలుసుకున్నారు. రైతులు ప్రస్తుతం స్లాట్ బుకింగ్‌కు సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. వ్యవసాయ శాఖకు చెందిన ఏఈఓలు రైతుల తరఫున స్లాట్ బుకింగ్ చేస్తుండడంతో, ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నదని వెల్లడించారు. అదే విధంగా, రైతులు ప్రొద్దునే ఏఎంసి కి వచ్చినా కూడా మార్కెటింగ్ శాఖ సిబ్బంది వెంటనే స్లాట్ బుక్ చేసి, అదే రోజు పత్తి అమ్ముకునే అవకాశం కల్పిస్తున్నార ని రైతులు తెలియ జేశారు. ఈ రోజు నుండి కొత్తగా అమల్లోకి వచ్చిన ముఖ్యమైన అంశం :వ్యవసాయ శాఖ ద్వారా 7 క్వింటాళ్ల కు పైగా దిగుబడి వచ్చిన రైతులు తమ సంబంధిత ఏ ఈ ఓ లను సంప్రదిస్తే,వారు క్రాప్ బుకింగ్ లో డేటా నమోదు చేసి వెంటనే సర్టిఫికెట్ ను జెనరేట్ చేస్తారన్నారు. ఈ సర్టిఫికెట్ నేరుగా సీసీఐ సాఫ్ట్‌వేర్ కు పంపబడుతుందని దీని ద్వారా రైతులు తమ ఎకరానికి వచ్చిన అసలు దిగుబడి మేరకు పత్తిని అమ్ముకునే అవకాశం పొందుతా రన్నారు. మార్కెటింగ్ అధికారి దీనిని రైతులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. అలాగే మార్కెటింగ్ శాఖ కపాస్ కిసాన్ యాప్ గురించి వీడియో రూపొందించి వ్యవసా య శాఖకు అందించింది. వ్యవసాయ శాఖ అధి కారులు గ్రామ స్థాయిలో రైతులకు ఈ యాప్ వినియోగం, ప్రయోజనాల పై అవగాహన కల్పి స్తున్నారని తెలిపారు రాబోయే రోజుల్లో మార్కెటిం గ్ శాఖ, వ్యవసాయ శాఖ కలిసి రైతులకు నేరుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చనున్నామని ఇందుకోసం పూర్తి షెడ్యూల్ కూడా సిద్ధం చేయడం జరుగుతుందని అన్నారు .

### ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 'పీజీ కోర్సుల స్పాట్ అడ్మిషన్లు.

**సూర్య కామారెడ్డి టౌన్**



స్థానిక కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్,సైన్స్ కళాశాలలో 2025-26 సంవత్సరమునకుగాను పీజీ లో తక్షణ ప్రవేశం (స్పాట్ అడ్మిషన్) పొందగోరే విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం కళాశాలలో M.A (ఇంగ్లీష్, తెలుగు, ఎకనామిక్స్,పొలిటికల్ సైన్స్),M S W, M.Com, M.Sc(బాటని,ఫారెస్ట్రీ, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, ఫిషరీస్) మొత్తం 12 కోర్సులందు ప్రవేశాలు జరిగి ఉన్నవి .TSCPGET ద్వారా జరిగిన మొదటి మూడు దశలలో అన్ని సబ్జెక్టులలో ప్రవేశాలు నిర్వహించారు. మిగిలిన సీట్ల కొరకు స్పాట్ అడ్మిషను నిర్వహించనున్నట్లు,అర్హత, ఆసక్తి గల విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లు పొందుటకు ఈనెల 20వ. తారీకు లోపు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో కళాశాల విభాగం అధిపతులను సంప్రదించి అడ్మిషన్లు పొందవచ్చని, అన్ని వసతులతో స్వయంప్రతిపత్తి హోదా కలిగి జాతీయస్థాయిలో గుర్తింపు పొందినటువంటి కళాశాలలో చేరి విద్యార్థులు ఉన్నత అవకాశాలు పొందాలని కళాశాల ప్రిన్సిపల్ డా కె. విజయ్ కుమార్ తెలిపారు.

### విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట

**సూర్య బాల్కొండ**




బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాల వద్ద రైతు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు రైతులకు పలు భద్రత సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ సుందర్ రావు, లైన్ ఇన్స్పెక్టర్ నరసయ్య , లైన్మెన్లు నవీన్, లక్ష్మణ్,మల్లేష్,గణపతి, సత్యం,సోమయ్య రైతులు పాల్గొన్నారు.

### జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గేలుపు పట్ల హర్షం వ్యక్తం

#### మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్

**సూర్య మోపాల్**



తెలంగాణ రాష్ట్రంలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ప్రత్యర్థి అభ్యర్థులతో బరిలో నిలిచి 24 వేల పై చీలుకు ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించడం హర్షించదగ్గ విషయమని ఇందల్ వాయి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల అభివృద్ధి కొరకు అహర్నిశలు పాటుపడుతూ అభివృద్ధి పనులలో పురోగతి సాధించడంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని తెలిపారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధికి సహకరించాలన్నారు. జూబ్లీహిల్స్ లో జరిగిన ఉప ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పుకు శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు పేర్కొన్నారు.

### గిరిజనులకు దోమతెరలు , విద్యార్థులకు బెంచిలను అందించిన లోయపల్లి నరసింహ రావు.

**సూర్య కామారెడ్డి టౌన్**




మాచారెడ్డి మండలానికి సంబంధించినటువంటి గిరిజనులకు తండాల్లో నివసిస్తున్నటువంటి పేదలకు మాచారెడ్డి మండలం తాజా మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో ఎన్టీపీసీ వారి 1000 దోమతెరలను , నర్సింగారావు విద్యార్థులకు బెంచీలను శనివారం రోజున అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో నర్సింగరావుతో పాటు ఎన్టిపిసి సిబ్బంది మాచారెడ్డి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని ఘనంగా సన్మానించిన ఉద్యగ సంఘాలు

**సూర్య ఇందూర్**



రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి (కలెక్టరేట్)కు శనివారం విచ్చేసిన బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డిని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికాయి. రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, రోడ్ల నిర్మాణాలు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి కలెక్టరేట్ లో ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు రమణ్ రెడ్డి నేతృత్వంలో ఆ సంఘం ప్రతినిధులు ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డికి స్వాగతం పలికారు. పూల మొక్కలు అందించి శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు సమర్ధవంతంగా సేవలు అందించాలని ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి సూచించారు. కాగా, టీఎన్జీఓల సంఘం అధ్యక్షుడు సుమన్ ఆధ్వర్యంలో కూడా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. రెవెన్యూ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ప్రశాంత్, శ్రీనివాస్, ప్రభు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళలకు కొనుగోలు కేంద్రాల ద్వారా ఉపాధి

**సూర్య- బిక్కనూర్**



వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను మహిళ సమైక్య సభ్యులకు కేటాయించడం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నారని, ఐకెపి ఎపిఎం సాయిలు చెప్పారు. శనివారం మండలంలోని పెద్ద మల్లారెడ్డి సింగిల్ విండో సొసైటీ ఆవరణలో ఏర్పాటు చేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సొసైటీ పరిధిలోని పలు గ్రామాలలో మహిళా సమైక్య ద్వారా ధాన్యాన్ని సేకరిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా మహిళా సమైక్య సభ్యులకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో మోహన్ గౌడ్, మహిళా సమైక్య సభ్యులు ఉన్నారు

### మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన రూరల్ ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



మండలంలోని తూంపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శనివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే యూకేజీ పిల్లలను గ్రామస్తులు కట్టుబడి చేసి గవర్నమెంట్ పాఠశాలకు పంపాలని నిర్ణయించడం జరిగింది. ప్రాథమిక పాఠశాలలో సరైన గదులు లేకపోవడంతో విద్యార్థులు నెలపైన కూర్చుంటాన్నారని జిల్లా విద్యాశాఖ అధికారితో రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఫోన్ లో మాట్లాడినారు. వెంటనే తగు చర్యలు తీసుకొని విద్యార్థులకు తరగతి గదిని కేటాయించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట సిరికొండ మండల అధ్యక్షులు బాకారం రవి, డిసిసి కార్యదర్శి భాస్కర్ రెడ్డి, నాయకుడు ఎర్రన్న, నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

### దుబాయిలో మరణించిన వ్యక్తి అంత్యక్రియలు పూర్తి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అమీనాపూర్ గ్రామానికి చెందిన తాండ్రాల మహిపాల్ గత పది రోజుల క్రితం దుబాయిలో గుండెపోటుతో మరణించడంతో కుటుంబం దిక్కు తోచని స్థితిలో ఉంది. శనివారం 12 గంటలకు దుబాయ్ నుండి మృతదేహం రావడంతో కుటుంబ సభ్యులు అంత్యక్రియలను నిర్వహించారు. కుటుంబ సభ్యుల రోదనను ఎవరు ఆపలేకపోయారు మృతునికి ఇద్దరు కూతుళ్లు భార్య ఉన్నారు. మృతుని కుటుంబం ఆర్థికంగా చాలా దిక్కు తోచని ఉన్నట్లుగా గ్రామస్తులు తెలిపారు. చేదోడు వాదోడుగా ఉండే మహిపాల్ మృతి చెందడంతో స్నేహితులు కూడా కంటతడి పెట్టారు.

### టీయూడబ్ల్యూజే తోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం

#### - పట్టణ ఆత్మీయ జర్నలిస్టుల సమావేశంలో నాయకులు

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు (ఐజేయూ) టీయూడబ్ల్యూజే తోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు వేణుగోపాల చారి, జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్ లు అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలో యూనియన్ పట్టణ జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు. జర్నలిస్టుల సమస్యలు, న్యాయమైన డిమాండ్లు, హక్కుల సాధన కోసం వర్కింగ్ జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండాలనీ పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు పట్టాలు అందజేసి, ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాజం మార్పు, అభివృద్ధి కోసం పాటు పడుతున్న జర్నలిసులను అన్నివిధాల ఆదుకోవాలన్నారు. అనంతరం రాజేశ్, శివ, అబిద్, అర్షద్ ,సురేష్ , శ్రీకాంత్, శ్రీనివాస్ లతో పట్టణ కమిటీని ప్రకటించారు. స్థానిక జర్నలిస్టుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు ప్రశాంత్, గంగాధర్, శ్రీనివాస్, వెంకటేష్, రాజు, ప్రభాకర్ , సురేష్, రెహమాన్, అన్వర్, మాజిద్, ఆశయ్య, రజాక్,హరీశ్ ,రమేష్ ,రంజిత్, శశి, రమణ, ప్రభు , రాము, పాల్గొన్నారు.

### 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**సూర్య ఇందూర్**



ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయము, చంద్రశేఖర కాలనీ, నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు పుస్తక ప్రదర్శన జరుగుతోంది. ఈ ప్రదర్శనలో వివిధ రకాల పుస్తకాలు ప్రదర్శనలో ఉన్నాయి. పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని గ్రంథాలయాధికారి శ్రీ పి.బుగ్గారెడ్డి సూచించారు. పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, రచయితలు పాల్గొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన, కవి సమ్మేళనం, రచయితల పరిచయం, చిత్రలేఖనం, వ్యాసరచన, పోటీలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో సహాయ గ్రంథపాలకులు పట్టేం.మధు పాఠకులు పాల్గొన్నారు.

### ఛార్జర్ పేలి అగ్ని ప్రమాదం.

**సూర్య మోపాల్**

మోపాల్ మండల్ సిర్పూర్ గ్రామంలోని ఓ ఇంట్లో ల్యాప్ టాప్ ఛార్జర్ పేలిపోయి మంటలు ఎగిసిపడ్డాయి. ఏ ఎస్సై కె. పరమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గణేష్ ఇంట్లో రాత్రి ఎప్పటి మాదిరిగా అతని కుమారుడు ల్యాప్ టాప్ ఛార్జింగ్ పెట్టాడు బయటికి వెళ్లి వచ్చే సరికి ఛార్జర్ పేలిపోయి ఇంట్లో నుంచి మంటలు ఎగిసిపడ్డాయి స్థానికులు చుట్టు పక్కల వారు అప్రమత్తమై మంటలను అదుపు చేశారు. ల్యాప్ టాప్, వ్యక్తి గత డాక్యుమెంట్లు, ఏసీ, ఫర్నిచర్, దుస్తులు, ఇతర విలువైన వస్తువులు కాలిపోయాయి. సుమారు రూ. 2.56లక్షల ఆస్తినష్టం వాటిల్లింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పిందన్నారు. బాధితుంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్సై పేర్కొన్నారు.

### ఈనెల 21, 22, 23న పెద్ద పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

**సూర్య బోధన్**

బోధన్ పట్టణంలోని 16వ వార్డులో పెద్ద పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన ఈనెల 21,22,23 న నిర్వహిస్తున్నట్టు పట్టణ అభివృద్ధి కమిటి సభ్యులు తెలిపారు. ఆలయం వద్ద పారిశుద్య పనులను మునిసిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ శనివారం పరిశీలించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి కమిటి కోశాధికారి గమరపేట శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సిపిఐ కార్మిక వర్గం కష్టజీవుల పార్టీ...వందేళ్ళ సభను విజయవంతం చేద్దాం...

**- మాజీ రాజ్యసభ ఎంపీ సయ్యద్ అజీజ్ పాషా**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

సిపిఐ కార్మిక వర్గం కష్టజీవుల పార్టీ అని వందేళ్ళ సభను విజయవంతం చేద్దామని మాజీ రాజ్యసభ ఎంపీ అజిత్ పాషా అన్నారు. శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ళ పండగ సందర్భంగా బస్సు ప్రచార జాత బాసర నుంచి ప్రారంభం అయ్యి శనివారం మధ్యాహ్నం నిజామాబాద్ చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆర్స పల్లి నుంచి గాంధీ గంజ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ గంజ్ లో బహిరంగ సభ నిర్వహించారు. కళాజాత కళాకారులు పాడిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మాజీ రాజ్యసభ ఎంపీ అజీజ్ పాషా, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ, రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రి, డీజీ నరేంద్ర ప్రసాద్, ఉప్పలయ్య, నగర కార్యదర్శి ఓమయ్య విచ్చేశారు. ఈ సందర్భంగామాజీ రాజ్యసభ ఎంపీ అజిత్ పాషా మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ తరువాత వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నది సిపిఐ మాత్రమే నన్నారు, దేశంలో ఎన్నో పార్టీలు పురుడు పోసుకున్నాయి అంతరించిపోయాయని, ప్రజల సమస్యల మీద, ప్రజల హక్కుల కోసం నిర్విరామంగా పోరాటాలు చేస్తూ ప్రజల ఆదరణ పొందినదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సిపిఐ త్యాగం వెలకట్టలేనిదన్నారు. ఆనాడు సాయుధ పోరాటంలో 5 వేల మంది ప్రాణ త్యాగం చేశారన్నారు. కమ్యూనిస్టు పార్టీ పుణ్యం వల్ల 10 లక్షల ఎకరాలు భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు.



నిజం పాలనకు వ్యతిరేకంగా సిపిఐ పోరాటాలు చేసిందన్నారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు. నిజామాబాద్ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలలో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ సభకు మూడు నుంచి ఐదు లక్షల వరకు కామ్రేడ్లు హాజరుకానున్నారని, ఇతర దేశాల నుంచి 40 మంది ప్రతినిధులు రానున్నారన్నారు. ఎన్నో ప్రజా సమస్యలపై, అంశాలపై సుదీర్ఘమైన చర్చ కొనసాగనుందని అన్నారు. వందేళ్ళ సభను గ్రాండ్ గా నిర్వహించుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం బడా నాయకులకు దేశంలో ఉన్న సంపదను దోచిపెట్టే కుట్ర పన్నుతుందని, ప్రశ్నించే కమ్యూనిస్టులు దేశానికి ఎంతో అవసరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం44 చట్టాలు బర్తరఫ్ చేసి నాలుగు నల్ల చట్టాలు తీసుకురావడం జరిగిందని, ఈ చట్టాల వల్ల ఎంతో నష్టం వాటిల్లే అవకాశం ఉందని సిపిఐ అనుబంధ కార్మిక సంఘాలు ఏకమై భారత్ బంద్ కు పిలుపునివ్వడం, ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందన్నారు. నాలుగు నల్ల చట్టాల యజమానులకి లాభం జరిగేలా ఉన్నాయని అవగాహన కల్పించడం జరిగిందని, సిపిఐ పార్టీ పోరాటాలతో కేంద్ర ప్రభుత్వం కొంత మేరకు తగ్గిందన్నారు. ఐక్య పోరాటాల వల్లని సమస్యలు పరిష్కరించబడతాయని ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, అప్పుడే సమస్యలు పరిష్కరించబడతాయన్నారు. రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యురాలు పశ్యపద్మ మాట్లాడుతూలి ..దేశాల ఆర్థిక స్థితిగతులను దెబ్బతీయడానికి ట్రంప్ ప్రయత్నం చేస్తున్నారని, ఎగుమతులు దిగుమతులపై అధిక సుంకాలు విధించడం సరికాదన్నారు. డిసెంబర్ 26న చరిత్రలో నిలిచిపోయే సిపిఐ శత జయంతి ఉత్సవ కార్యక్రమం విజయ వంతం చేద్దామన్నారు. ఎగుమతులు దిగుమతులపై అధిక సుంకాలు విధించడం సరికాదన్నారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని, అందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ప్రజా పోరాటాలు, సిపిఐ సాధించిన విజయాల గురించి చర్చించగలిగె ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. ఆనాడు రాజరికపు పాలనను కులద్రోసి ప్రజా సమస్యల పరిష్కారం చూపే సిపిఐ లో అనేకమంది మేధావులు, విద్యావేత్తలు కార్మిక కర్షకులు పార్టీలో చేరడం జరిగిందన్నారు. దున్నేవాడిది భూమి అని, భూమిలేని పేదలకు వేల ఎకరాలు పంపిణీ చేసిన ఘనత సిపిఐ కి దక్కుతుందన్నారు. మెక్ అమెరికా బిగ్ అగైన్ అని అతిపెద్ద సంపద గల దేశంగా మార్చుకోవడంలో భాగంగా ఎగుమతులు దిగుమతులను పెంచుతూ ట్రంప్ కుట్ర చేస్తున్నారన్నారు. దేశంలో రాష్ట్రంలో కార్మిక కర్షకులు ఇబ్బందుల పాలవుతున్న పాలకులు పట్టించుకోవడంలేదనీ గుర్తు చేశారు. ప్రజలకు అండగా నిలిచే సిపిఐ కి మద్దతు తెలిపాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో. జిల్లా నాయకులు రాజేశ్వర్, రాజన్న, స్వరూప రాణి, బి రఘురాం, సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూభారతి అర్జీలను వేగంగా పరిష్కరించాలి

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను, సాదాబైనామా దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఒక్కో మండలం వారీగా భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టిన చర్యల గురించి ఆరా తీశారు. పెండింగ్ దరఖాస్తుల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, రెండు రోజుల్లో అర్జీలు పరిష్కారం కావాలని అన్నారు. సాదాబైనామా ద్వారా భూములు కొనుగోలు చేసిన వారికి యాజమాన్య హక్కులు కల్పించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టం లక్ష్యం నెరవేరేలా అర్హత కలిగిన ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. చిన్నచిన్న కారణాలతో సాదాబైనామా అర్జీలు తిరస్కరించకూడదని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు తు.చ తప్పకుండా అమలు చేయాలని, దరఖాస్తులు తిరస్కరణకు గురైతే అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదాబైనామా దరఖాసులను వెంటనే సబ్ కలెక్టర్, ఆర్డీఓ కార్యాలయాలకు ఫార్వర్డ్ చేయాలని ఆదేశించారు. కాగా, ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సన్నాహక ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాల మ్యాపింగ్ ను తప్పిదాలకు తావు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ప్రమాదవశత్తు వాగులో పడి ఒకరు మృతి..

**సూర్య- నవీపేట్**



మండలంలో గల నాళేశ్వర్ గ్రామంలో కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు వాగులో పడి ఒకరు మృతి చెందినట్లు ఎస్సై సిహెచ్ తిరుపతి శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మాక్లూర్ మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన పెరిగే చిన్న సాయిలు (51) శుక్రవారం నందిపేట్ మండలం తల్వేద గ్రామంలో బంధువుల పెండ్లికి వచ్చి చీకటి పడడంతో అత్తగారి గ్రామమైన నాళేశ్వర్ లో బావమరిది కిషన్ ఇంట్లో నిద్రించాడు. శుక్రవారం వేకువ జామున కాలకృత్యాలు తీర్చుకోవడానికి గ్రామ పొలిమేరలో గల వాగు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు వాగులు పడిపోయాడు. సమయం ఉదయం 7 గంటలు దాటిన తిరిగి రాకపోయేసరికి గ్రామ పరిసరాల్లో వెతుకుతుండగా వాగు నీటిలో తేలుతూ మృతదేహం కనిపించింది. తన తండ్రి కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెంది ఉంటాడని కుమారుడు సందీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## క్రీడాకారులను సన్మానించిన వ్యాయామ ఉపాధ్యాయ దంపతులు

**సూర్య, నాగిరెడ్డిపేట్**



జిల్లాస్థాయి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులను శనివారం గోపాల్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సభాత్ కృష్ణ దంపతులు ఘనంగా సన్మానించారు. మండలంలోని గోలి లింగాల్ గ్రామానికి చెందిన విద్యార్థిని ఎల్లవ్వ గోపాల్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతుంది. ఎల్లవ్వ జిల్లాస్థాయి 69వ నెట్ బాల్ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయింది. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినిని వ్యాయామ ఉపాధ్యాయుడు సబాత్ కృష్ణ ఆయన భార్య మీరతాయి లు విద్యార్థినిని అభినందించి, ఆమెను ప్రోత్సహిస్తూ ట్రాక్ షూట్, షూస్ ను బహుకరించారు. అలాగే విద్యార్థిని పదవ తరగతి విద్య ముగిసే వరకు ఎల్లవ్వ చదువు కు అవసరమయ్యే ఆర్థిక అవసరాలు పూర్తిగా తీరుస్తామని మీరాతాయి తెలిపారు. అలాగే రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడల్లో పాల్గొని వచ్చిన గ్రామానికి చెందిన విద్యార్థులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చలికాలంలో ప్రజలు జాగ్రత్త ఉండాలి

**-ఎల్లారెడ్డి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ హిమబిందు**

**సూర్య, లింగంపేట్**



చలికాలంలో ప్రజలు జాగ్రత్త ఉండాలని ఎలారెడ్డి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ హిమబిందు అన్నారు. ఆమె శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని లింగంపేట్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్,మత్తమాల్,పిహెచ్సి ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. చలికాలంలో ఉష్ణోగ్రతలు పడిపోవడం వలన చలి అధికంగా ఉంటుందని చిన్నపిల్లలు,పెద్దలు జలుబు,దగ్గు,జ్వరం మొదలైన వ్యాధుల భారిన పడే అవకాశం ఉంటుందని పలు జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యం కాపాడుకోవాలని పలు సూచనలు వెల్లడించారు. చలి నుండి రక్షించుకునేందుకు ఉన్ని దుస్తులు,స్వేటర్లు, ధరించాలన్నారు. తల,చెవులు,చేతులు,కాళ్లు చలి ఎక్కువ పెట్టె బాగాలకు టోపీ,మాఫ్లర్ గ్లోవ్స్, పెట్టుకొని చలి నుంచి రక్షించుకోవాలన్నారు. వెచ్చని ఆహారం,పానీయాలు,అల్లం టీ,గ్రీన్ టీ సూపు లాంటి వేడి పదార్థం తీసుకోవాలని పేర్కొన్నారు. శీతాకాలంలో నీరు తక్కువగా తాగుతే డిఐడ్రేషన్షన్ వస్తుంది కాబట్టి గోరువెచ్చని నీరు తాగి డిఐడ్రెషన్ నుండి రక్షించుకోవాలని తెలిపారు. ఇంట్లో గాలి నేరుగా తగల కుండా కిటికీలు,తలుపులు మూసి ఉంచాలన్నారు. పిల్లలు పెద్దవారు ఎక్కువసేపు చలిలో ఉండకూడదని అన్నారు. ఐదారు సార్లు గోరువెచ్చ నీటిని తాగాలని సూచించారు. రోగ నిరోధక శక్తి పెంచుకోవడం కోసం విటమిన్ సి అధికంగా ఉన్న నారింజ,నిమ్మ,ఉసిరి తీసుకోవడం మంచిదని సలహా ఇచ్చారు.

## సామూహిక సత్యనారాయణ వ్రతాలు..

**సూర్య రాజంపేట**



మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో కార్తీక మాస ఏకాదశి సందర్భంగా శనివారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. సుమారు 15 జంటలు ఈ వ్రతాల్లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. కామారెడ్డి, నిజామాబాద్, సిరిసిల్ల తదితర జిల్లాల నుండి భక్తులు విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ కమలాకర్ రెడ్డి, ఈఓ ప్రభురాంచంద్రం గుప్తా, ఆలయ అర్చకులు, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్‌తో పాటు ఆలయ సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రధాన సలహాదారుడికి ఘనస్వాగతం


**సూర్య బోధన్**




తెలంగాణ ప్రభుత్వ క్యాబినెట్ ప్రధాన సలహాదారుగా ఇటీవల నియమితుల్కైన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి శుక్రవారం బోధన్ పట్టణానికి చేరుకోగా, కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఆచన్‌పల్లి వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు పూల గజమాలు అర్పించి ఆయనను ఉత్సాహంగా ఆహ్వానించారు. అనంతరం ఆచన్‌పల్లి నుంచి పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో కాంగ్రెస్ తరఫున ఏర్పాటు చేసిన ప్రత్యేక సన్మాన సభ వేదిక వరకు పార్టీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ ద్వారా సభాస్థలికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ వినియోగానికి నూతనంగా ఏర్పాటు చేసిన మూడు వాహనాలను సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. బోధన్ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టేలా కృషి చేస్తానని, పట్టణానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను తీసుకురాగలిగే విధంగా తన పదవిని వినియోగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. బోధన్ రహదారులు, కాలువలు, పట్టణ మౌలిక సదుపాయాల బలోపేతానికి సమగ్ర ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు వెల్లడిరచారు. సుదర్శన్ రెడ్డి నియామకాన్ని స్థానిక కాంగ్రెస్ నేతలు స్వాగతిస్తూ, బోధన్ పురోగతికి ఇది సానుకూలంగా మారుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదాన కార్యక్రమం ప్రారంభం

**సూర్య బోధన్**



బోధన్ ఏకచక్ర అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్య అన్నదాన భిక్షా కార్యక్రమాన్ని శుక్రవారం బోధన్ ఎసిపి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు పల్లంపాటి శివ నారాయణ తెలిపారు. స్వాములకు ప్రతిరోజూ భిక్షా ఏర్పాట్ల కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు. ఈ కార్యక్రమం కొయ్యాడ శ్రీనివాస్ గౌడ్, పావులూరు వెంకటేశ్వరరావు, మాటూరి ప్రసాద్, చల్లా శ్రీనివాసరావు, రమేష్ బ్రహ్మయ్య గౌడ్ పర్యవేక్షణలో సాగనుంది. జనవరి 5 వరకు నిత్యం భిక్షా కార్యక్రమం కొనసాగుతుందని, భక్తులు ఈ సేవను సద్వినియోగం చేసుకోవాలని, దాతలు సహకరించాలని ట్రస్ట్ కమిటీ విజ్ఞప్తి చేసింది. కార్యక్రమంలో ఎమ్మార్వో విఠల్, ఎలక్ట్రిసిటీ ఏఈ నాయిని కృష్ణ, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర సమరంలో మొట్టమొదటి గిరిజన యోధుడు బిర్సా ముండా

**- బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



భారతదేశంలో బ్రిటిష్ పాలన కొనసాగుతున్న సమయంలో వారికి వ్యతిరేకంగా జరిగిన స్వతంత్ర సమర ఉద్యమంలో పాల్గొన్న మొట్ట మొదటి గిరిజన యోధుడు బీహార్ రాష్ట్రానికి చెందిన బిర్సా ముండా అని బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు అన్నారు. బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పిం చారు. అనంతరం యాదగిరి బాబు మాట్లాడుతూ 1858-94 మధ్యకాలంలో స్వతంత్రం కోసం బలమైన నాయకత్వం లేకపోవడం వల్ల బిర్సా ముండా గిరిజను లందరినీ సమీకరించి ఏకం చేసి బ్రిటిష్ వారు అక్రమంగా వసూలు చేస్తున్న పన్నులకు వ్యతిరేకంగా పోరాడిన దీశాలని కొనియాడారు. అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఆయన మీద పలు కేసులు నమోదు చేయడం వల్ల రెండు సంవత్సరాలు పాటు జైలు శిక్ష అనుభ వించిన గొప్ప దేశభక్తుడని కొనియాడారు. 1897లో బిర్సా ముండా 400 మంది సైన్యాన్ని సొంతంగా తయారుచేసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. ఈ ఉద్యమంలో వేలాదిమంది గిరిజనులను అరెస్టు చేసి కేసులు పెట్టిన మొక్కవోని దీక్షతో బిర్సా ముండా పోరాడారని అన్నారు. ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం అతనిపై ఎన్ని ఆంక్షలు విధించిన లొంగని గొప్ప దేశభక్తుడని పేర్కొన్నారు. 1900 సంవత్సరంలో ఫిబ్రవరి 3న బ్రిటిష్ ప్రభుత్వం అతనిపై విష ప్రయోగం చేసి బలి తీసుకుందని అన్నారు. నేడు నరేంద్ర మోడీ నాయకత్వంలో బిర్సా ముండాను స్పూర్తిగా తీసుకొని దేశంలోని ఆదివాసి తండాల్లో వందల సంవత్సరాలుగా కనీస ప్రాథమిక సౌకర్యాలు నోచుకోని 18 వేల గిరిజన తండాల్లో ప్రాథమిక సౌకర్యాలు అయిన తాగునీరు సాగునీరు రోడ్లు వెలుతురు తదితర అంశాలను అందించి బిర్సా ముండా ఆశయాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు నలువాల తిరుపతి, పిల్లి శ్రీనివాస్, గుంటుక సదాశివ్, కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జిల్లా కార్యదర్శి సాంబారి కళావతి, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి చందు, మరిపెల్లి సత్యం, దొనికల నవీన్, కొక్కుల గణేష్, ధర్మపురి మండల అధ్యక్షులు కుమ్మరి తిరుపతి, పట్టణ ఉపాధ్యక్షులు ఇట్యాల రాము, జున్ను సంతోష్, భానుప్రియ, గిరిజన నాయకులు డాక్టర్ బనావత్ తిరుపతి, హపావత్ గంగాధర్, మాజీ ఎంపిటిసి రాజేందర్, గూగులవత్ జలపతి, బాణావత వంశీ, భూక్య దేవేందర్,బుక్యరాజు, అజ్మర్ రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

## హలో మాల ఛలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల అర్బన్**



రాజ్యాంగ హక్కుల సాధన సభకు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ పిల్లి సుధాకర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద శనివారంం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి ఆసాది పురుషోత్తం, జిల్లా అధ్యక్షులు పొనగంటి రాజయ్య,రాష్ట్ర నాయకులు బత్తుల ప్రదీప్, చెనల్ల సుమన్, జవ్వాజి శంకర్, ఎలామాద్రి కిషోర్,కారం ఇంద్రయ్య, దాసరి బాబు, పూలేరి రాము, బైండ్ల రవి, దోస గణేష్ తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ లో వంద శాతం ఉత్తీర్ణత సాధించెందుకు కృషి.

**- జిల్లా ఇంటర్ విద్యాధికారి షేక్ సలాం.**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



ఇంటర్ వార్షిక పరీక్షల్లో కామారెడ్డి జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేస్తున్నట్టు జిల్లా ఇంటర్ విద్యాధికారి షేక్ సలాం తెలిపారు. ఆయన శనివారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రమంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల లెక్చరర్లకు ,విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో గత సంవత్సరం ఇంటర్ పరీక్షల్లో 55 శాతం ఉత్తీర్ణత సాధించగా నట్టు, 2026 లో జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక స్టడీ అవర్ ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో మొత్తం 85 జూనియర్ కళాశాలలు ఉన్నాయని, అందులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 20 ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని మొత్తం జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ఫస్టియర్ , సెకండ్ ఇయర్ లలో వివిధ గ్రూపుల్లో ,వృత్తి విద్య కోర్సుల్లో 18,755 మంది విద్యార్థులు విద్యానిభ్యసిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో విద్యా బోధన సక్రమంగా నిర్వహించడానికి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు విద్య పైన ప్రత్యేక దృష్టి సారించి, కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆయన విద్యార్థులను కోరారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం.. తప్పిన ప్రాణ నష్టం

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని సిద్ధి రామేశ్వర్ నగర్ గ్రామ శివారులో శనివారం రాత్రి మహారాష్ట్ర నుండి వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు పోలీసులు వేగా నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన డ్రమ్ములను ఢీకొంది. ఆ సమయంలో ఎలాంటి వాహనాలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. బస్సు డ్రైవర్ మద్యం మత్తులో వాహనాన్ని నడపడం వల్ల ప్రమాదం చోటు చేస్తుందని ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## నాణ్యమైన చేప పిల్లలతో మత్స్య కార్మికులకు మరింత మెరుగైన ఉపాధి

**- ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి వెల్లడి**

**- కలెక్టర్ తో కలిసి అశోక్ సాగర్ లో చేప పిల్లల విడుదల**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



మత్స్య కార్మిక కుటుంబాల ఉపాధిని మెరుగుపర్చి, వారిని ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు గాను నాణ్యమైన చేప పిల్లల పెంపకంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించామని ప్రభుత్వ సలహాదారు, బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. మత్స్య అభివృద్ధి పథకం కింద 2025 – 2026 సంవత్సరానికి గాను వంద శాతం సబ్సిడీపై చెరువులు, రిజర్వాయర్లలో చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమంలో భాగంగా శనివారం ఎడపల్లి మండలం జానకంపేట్ లోని అశోక్ సాగర్ చెరువులో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి చేప పిల్లలను లాంఛనంగా వదిలారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యుల సమక్షంలో చేప పిల్లల రకాలను, సైజును, నాణ్యతను పరిశీలించి, బరువును తూకం వేస్తూ, ఒక్కోటిగా వాటి సంఖ్యను క్షుణ్ణంగా లెక్కించిన మీదట చెరువులో వదిలారు. జిల్లా వ్యాప్తంగా ఈ సీజన్ లో 4.54 కోట్ల చేప పిల్లలను పెంపకం నిమిత్తం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే అశోక్ సాగర్ చెరువులో బొచ్చ, రోహు, బంగారు తీగ జాతికి చెందిన 1,14,600 చేప పిల్లలు వదలడం జరిగిందని వివరించారు. ప్రతి చోట చెరువులు, ఇతర జలాశయాలలో చేప పిల్లలను వదిలే ముందు మత్స్య కార్మిక సంఘాల సభ్యులు తప్పనిసరిగా వాటి నాణ్యతను పరిశీలించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి హితవు పలికారు. నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగానే చేప పిల్లలు కేటాయించబడినాయా? లేదా? అన్నది జాగ్రత్తగా నిర్ధారించుకోవాలని సూచించారు. ఎక్కడైనా తేడా జరిగినా, క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు ఉన్నా, వెంటనే జిల్లా అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మత్స్యశాఖ సహాయ సంచాలకులు ఆంజనేయ స్వామి, మత్స్య కార్మిక సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడిని కలిసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

**సూర్య నిజాంసాగర్**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు శనివారం కలిశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిచిన సందర్భంగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నిజాంసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఉన్నారు.



## జిల్లా యునైటెడ్ క్రిస్టియన్ ఫెలోషిప్ అసోసియేషన్ అధ్యక్షులుగా రెవ.డా.ఆర్.జీవ రత్నం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా యునైటెడ్ క్రిస్టియన్ ఫెలోషిప్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులుగా జగిత్యాల సిఎస్ఐ వెస్లీ చర్చ్ పాస్టర్ రెవ.డా.ఆర్.జీవ రత్నంను ఎన్నుకున్నారు. 200 మందికి పైగా క్రైస్తవ పాస్టర్లు, నాయకులతో కలిసి సమాజ శ్రేయస్సు, అభ్యున్నతి కొరకు విస్తృతంగా పని చేయాలని, ఇందు కోసం  ఒక అడహక్ కమిటితో జిల్లా కార్యవర్గం ఎన్నికలను నిర్వహించినట్లు అడహక్ కమిటి సభ్యులు శనివారం విలేకరులకు వెల్లడించారు. యునైటెడ్ క్రిస్టియన్ ఫెలోషిప్ 2025-2027 జిల్లా కార్యవర్గం ఎన్నికల కొరకు అడహక్ కమిటి ఇటివల స్వీకరించిన నామినేషన్ లలో అన్ని పదవులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే వచ్చినందున అన్ని పదవులను ఏకగ్రీవంగా తీర్మానించి ప్రకటిస్తునట్లు తెలిపారు. అలాగే ఉపాధ్యక్షులుగా పాస్టర్ ఎలియా మెంగు (మెట్పల్లి) పాస్టర్ డి.శాంతి కుమార్ (ధర్మపురి), ప్రధాన కార్యదర్శి పాస్టర్ ఏ. సిల్వాన్ ( జగిత్యాల), కోశాధికారి పాస్టర్ ఆర్.గిద్యోన్ (ఇబ్రహీంపట్నం), సహాయ కార్యదర్శులుగా పాస్టర్ గసికంటి సామ్యేల్ (భూషణ్ రావుపేట), జి. లాజర్ (శేకల్ల)లను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండలాల నుండి ఒక్కొక్కరిని మండల ఎక్జిక్యూటివ్ సభ్యునిగా ఎన్నుకోవటం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా పాస్టర్ సామ్యేల్ నాయక్ (మెట్పల్లి) ని గౌరవ జిల్లా అధ్యక్షులుగా, బ్రదర్ సతీష్ కుమార్ (కోరుట్ల )ని జిల్లా చీఫ్ అడ్వైజర్ గా జిల్లా అడహక్ కమిటి సభ్యులు దయానంద్ (కోరుట్ల) ఎలియా (కొడిమ్యాల ), దేవిడ్ (ధర్మపురి ), బెన్నీ (జగిత్యాల ), ప్రభు చరణ్ (జగిత్యాల) ను గౌరవ సలహాదారులుగా నియమించుకోవటం జరిగిందని తెలిపారు.

## బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలపై అవగాహన

**సూర్య జగిత్యాల రూరల్**



జగిత్యాల రూరల్ మండలంలోని పలు గ్రామాలలో పాఠశాలల్లో శనివారం బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, చైల్డ్ హెల్ప్ లైన్ విభాగం, సఖి వన్ స్టాప్ సెంటర్ విభాగల నుండి ఉద్యోగులు మండల కేంద్రంలో బాల్య వివాహాల పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.పాఠశాలల్లోని విద్యార్థులకి వ్యాసరచన పోటీలు నిర్వహించి, గెలిచిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగినది. చిన్న వయసులో వివాహం చేయడం వల్ల అమ్మాయిలు మానసికంగా బలహీనపడతా రన్నారు. బాల్య వివాహాల వల్ల శారీరకంగా జరిగే అనర్థాల పై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం గురించి వివరించి గ్రామాలలో బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి తెలియజేయాలని టోల్ ఫ్రీ నెంబర్స్ 181, 14567, 1930, పోక్సో చట్టం గురించి వివరించారు. చిన్న వయసులో ఎవరికి వివాహం చేయకూడదని చేస్తే వారిని చట్ట ప్రకారం ఎలా శిక్షిస్తారో తెలియజేసి పోక్సో యాక్ట్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులు, పాఠశాలల్లోని టీచర్లు అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పారామెడికల్ సిబ్బంది, గ్రామ పెద్దలు,మత పెద్దలు, పాఠశాలలోని తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థి విద్యార్థినులు మహిళా సంఘం నాయకులు, కిశోర బాలికలు, మహిళలు, పాల్గొన్నారు.

## బోధనేతర పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య మల్లాపూర్**



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ లో ఒప్పంద ప్రాతిపదికన పని చేయుటకు బోధనేతర పోస్టుల నియామకానికి నేటి నుండి నవంబర్ 18వ తేది వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్, మోడల్ స్కూల్ లో హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్, నైట్ వాచ్ ఉమెన్ ఖాళీగా వున్నాయని హెడ్ కుక్, వాచ్ ఉమెన్ పోస్ట్ కి 10వ తరగతి, అసిస్టెంట్ కుక్ పోస్ట్ లకు 7వ తరగతి అర్హత కలిగివుండాలన్నారు. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.